# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 62 | పేజీలు: 4 | వెల: రూ.4/- | శనివారం 25 అక్టోబర్ 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## ఎన్డీఏ అంటే వికాసం... ఇండియా కూటమి వినాశనం

### బీహార్ ఎన్నికల ప్రచారంలో జెపి నడ్డా విసుర్లు

**పాట్నా, అక్టోబర్ 24 (నమస్తే ఉదయం)**

బిహార్ ఎన్నికలను ఎన్డీయే 'వికాసానికి', ఇండియా కూటమి 'వినాశనానికి' మధ్య జరుగుతున్న పోరుగా భాజపా అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జేపీ నడ్డా పేర్కొన్నారు. భాగస్వామ్య పక్షాలను అంతం చేసే పరాన్నజీవి పార్టీగా కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డారు. లాలూ ప్రసాద్ యాదవ్ నేతృత్వంలోని ఆర్జేడీ.. రంగ్‌దారీ (దోపిడీ), జంగల్‌రాజ్ (ఆటవిక పాలన), దాదాగిరీ (దౌర్జన్యం)లకు ప్రతీక అని విమర్శించారు. బిహార్‌లోని ఔరంగాబాద్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ఆయన ఈమేరకు ప్రసంగించారు. తాను పట్నాలోనే పుట్టానని, బిహార్‌లోనే 20 ఏళ్లు గడిపానని.. ఆర్జేడీ చీకటి యుగం గురించి తనకు తెలుసని కేంద్ర మంత్రి నడ్డా పేర్కొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక బరిలో 58 మంది అభ్యర్థులు

### నియోజకవర్గంలో 4,01,365 మంది ఓటర్లు

### ఓటర్లలో 2,08,561 మంది పురుషులు, 1,92,779 మంది మహిళలు

### నోటిఫికేషన్ తర్వాత పెరిగిన 2,383 మంది ఓటర్లు



**హైదరాబాద్, అక్టోబర్ 24 (నమస్తే ఉదయం)**

హైదరాబాద్ నగరంలోని జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఓటర్ల తుది జాబితాను జిల్లా ఎన్నికల అధికారి ఆర్.వి. కర్ణన్ ప్రకటించారు. ఈ నియోజకవర్గంలో మొత్తం 4,01,365 మంది ఓటర్లు ఉన్నారని ఆయన వెల్లడించారు. ఈ మేరకు ఆయన మీడియా సమావేశం నిర్వహించి వివరాలు తెలియజేశారు. నియోజకవర్గంలో నాలుగు లక్షలకు పైగా ఓటర్లు ఉన్నారని, వీరిలో 2,08,561 మంది పురుషులు, 1,92,779 మంది మహిళలు ఉన్నారని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన తర్వాత జూబ్లీహిల్స్‌లో 2,383 మంది ఓటర్లు పెరిగినట్లు ఆయన తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో నిత్యం తనిఖీలు నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. ఇప్పటి వరకు రూ. 2.84 కోట్లు స్వాధీనం చేసుకున్నామని, అలాగే రూ. 3.69 లక్షల విలువ చేసే 512 లీటర్ల మద్యం పట్టుకున్నామని తెలిపారు. ఉప ఎన్నిక బరిలో 58 మంది అభ్యర్థులు ఉన్నందున ఒక్కో పోలింగ్ బూత్‌లో నాలుగు బ్యాలెట్ యూనిట్స్, ఒక వీవీప్యాట్ వినియోగిస్తామని జిల్లా ఎన్నికల అధికారి వివరించారు.

## కర్నూలు శివారులో..

# ఘోర ప్రమాదం

- ద్విచక్రవాహనాన్ని ఢీకొన్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు
- బైక్‌ను ఈడ్చుకుపోవడంతో చెలరేగిన మంటలు
- నడిరోడ్డుపై నిలువునా తగలబడిపోయిన బస్సు
- హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళుతుండగా దుర్ఘటన
- 19 మంది ప్రయాణికుల సజీవ దహనం
- ద్విచక్రవాహనదారుడూ దుర్మరణం
- డ్రైవర్ నిర్లక్ష్యమే వారికి మరణశాసనం



**కర్నూలు, అక్టోబర్ 24 (నమస్తే ఉదయం)**

కర్నూలు జిల్లా చిన్నటేకూరు వద్ద శుక్రవారం తెల్లవారుజామున చోటు చేసుకున్న ఘోర బస్సు ప్రమాదం రాష్ట్రాన్ని విషాదంలో ముంచింది. హైదరాబాద్ నుంచి బెంగళూరుకు వెళ్తున్న వేమూరి కావేరి ట్రావెల్స్ ప్రైవేట్ బస్సును (నంబర్ %ణణ01 చీ%9490) బైక్ ఢీకొట్టడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. క్షణాల్లోనే మంటలు బస్సు మొత్తాన్ని చుట్టుముట్టాయి. ప్రయాణికులు గాఢనిద్రలో ఉండటంతో తేరుకునేలోపే బస్సు దగ్ధమైపోయింది. డీఐజీ కోయ ప్రవీణ్ వివరాల ప్రకారం బస్సులో మొత్తం 43 మంది ఉన్నారు. అందులో 41 మంది ప్రయాణికులు, ఇద్దరు డ్రైవర్లు. 41 మంది ప్రయాణికుల్లో 39 మంది పెద్దలు, ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. వీరిలో 10 మంది మహిళలు. ఇప్పటివరకు బస్సులో నుంచి 19 మృతదేహాలు ఫోరెన్సిక్ బృందం వెలికితీసింది. వీరి గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోందని చెప్పారు. సురక్షితంగా ఉన్న 19 మందిని గుర్తించామని, వీరిలో పలువురు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని తెలిపారు. ప్రమాదం ఎలా జరిగింది: హైదరాబాద్ నుంచి రాత్రి 10.30 గంటలకు బయలుదేరిన బస్సు తెల్లవారుజామున

..మిగతా 2లో




# లోతుగా విచారణ

### 16 టీమ్స్‌తో దర్యాప్తు

### అందరిపైనా చర్యలు ఖచ్చితంగా ఉంటాయి

### రాష్ట్రానికి చెందిన మృతులకు రూ. 5 లక్షలు

### హోమ్ మంత్రి అనిత వెల్లడి

**కర్నూలు, అక్టోబర్ 24 (నమస్తే ఉదయం)**

కర్నూలులో బస్సు ప్రమాదం జరగడం భాదాకరమని హెూం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. కర్నూలు వ్యాస్ ఆడిటోరియంలో మంత్రులు అనిత, రాం ప్రసాద్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ 44 మంది ప్రయాణిస్తున్న బస్సు అగ్ని ప్రమాదానికి గురైందని తెలిపారు. ఈ ప్రమాదంలో 17 మంచి పెద్దవారు, ఇద్దరు చిన్న పిల్లలు మృతి చెందారని తెలిపారు. అలానే మృతుల్లో ఒక గుర్తు తెలియని వ్యక్తి ఉన్నారని అన్నారు. మృతదేహాలు గుర్తుపట్టలేని విధంగా ఉన్నాయని, చనిపోయిన వ్యక్తుల డీఎన్ఏ ఆధారంగా వారి కుటుంబ సభ్యులకు అందజేస్తామని మంత్రి అనిత అన్నారు. నిందితులు అందరిపై చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. ఇప్పటికే పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లు మంత్రి తెలిపారు. బస్సుకు ఆలిండియా పర్మిట్, ఫిట్‌నెస్ పత్రాలు ఉన్నాయని అన్నారు. ఇకపై ఇలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటామని,

..మిగతా 2లో

## తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం..

# జాయింట్ కలెక్టర్ పోస్టు రద్దు

### అదనపు కలెక్టర్లకు ఫారెస్ట్ సెటిల్‌మెంట్ ఆఫీసర్ బాధ్యతలు

### అటవీ భూముల వివాదాల వేగవంతమైన పరిష్కారమే లక్ష్యం

### 1967, 1927 అటవీ చట్టాల కింద ఉత్తర్వులు జారీ

### పాత విధులతో పాటు అటవీ భూముల పర్యవేక్షణ బాధ్యత

### ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ పర్యవేక్షణలో నూతన వ్యవస్థ

**హైదరాబాద్, అక్టోబర్ 24 (నమస్తే ఉదయం)**

తెలంగాణలో పరిపాలన వ్యవస్థలో రాష్ట్ర ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. అటవీ భూములకు సంబంధించిన వివాదాలను వేగంగా, పారదర్శకంగా పరిష్కరించే లక్ష్యంతో జాయింట్ కలెక్టర్ పోస్టును రద్దు చేసింది. ఇకపై జిల్లా అదనపు కలెక్టర్లే ఫారెస్ట్ సెటిల్‌మెంట్ ఆఫీసర్లుగా (ఎఫ్ఎస్ఓ) వ్యవహరిస్తారని స్పష్టం చేసింది. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లకు ఈ నూతన బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. 1967 అటవీ చట్టం, 1927 నాటి చట్టాల ప్రకారం అదనపు కలెక్టర్లకు ఈ నియామకాలు చేపట్టినట్లు ప్రభుత్వం తన ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ మార్పుతో



పాలనలో జవాబుదారీతనం పెరిగి, అటవీ భూముల సమస్యలు త్వరితగతిన పరిష్కారమవుతాయని భావిస్తోంది. ఫారెస్ట్ సెటిల్‌మెంట్ ఆఫీసర్లుగా అదనపు కలెక్టర్లు అటవీ భూముల హక్కులను నిర్ధారించడం, అటవీ ప్రాంతాల

..మిగతా 2లో



## రేవంత్‌ను కలిసిన

# పంజాబ్ మంత్రులు

### గురుపురబ్ ఉత్సవానికి సిఎం రేవంత్‌కు ఆహ్వానం

**హైదరాబాద్, అక్టోబర్ 24 (నమస్తే ఉదయం)**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన పంజాబ్ మంత్రులు సంజీవ్ అరోరా, గుర్మీత్ సింగ్ ఖుడియన్‌లు కలిశారు. పంజాబ్‌లో జరిగే 350వ 'గురుపురబ్' ఉత్సవానికి పంజాబ్ ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రుల ప్రతినిధి బృందం ఆహ్వానం అందచేసింది. ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తదితరులు ఉన్నారు. మంత్రుల బృందానికి సిఎం స్వాగతించి శాలువా కప్పి సన్మానించారు.



## రేవంత్ రెడ్డిని తన పెళ్లికి ఆహ్వానించిన

# నారా రోహిత్

### నటి శిరీష లేళ్లతో అక్టోబర్ 30న నారా రోహిత్ వివాహం

### హైదరాబాద్‌లో నాలుగు రోజుల పాటు ఘనంగా పెళ్లి వేడుకలు

### 'ప్రతినిధి-2' సినిమా సెట్స్‌లో ఇరువురి మధ్య చిగురించిన ప్రేమ

**హైదరాబాద్, అక్టోబర్ 24 (నమస్తే ఉదయం)**

టాలీవుడ్ హీరో నారా రోహిత్ తన జీవితంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించబోతున్నారు. నటి శిరీష లేళ్లతో ఆయన ఏడడుగులు వేయనున్నారు. అక్టోబర్ 30న హైదరాబాద్‌లో వీరి వివాహ వేడుక అంగరంగ వైభవంగా జరగనుంది. ఈ నేపథ్యంలో పెళ్లి పనుల్లో బిజీగా ఉన్న రోహిత్.. తాజాగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి తన వివాహానికి ఆహ్వానించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.వివాహ వేడుకలను నాలుగు రోజుల పాటు అత్యంత ఘనంగా నిర్వహించేందుకు నారా కుటుంబం ఏర్పాట్లు చేస్తోంది. అక్టోబర్ 25న హల్దీ, 26న సంప్రదాయబద్ధంగా పెళ్లికొడుకు కార్యక్రమం, 28న మెహందీ వేడుకలు జరగనున్నాయి. ఇక అక్టోబర్ 30న రాత్రి 10:35 గంటలకు శుభ ముహూర్తాన రోహిత్, శిరీష ఒక్కటవ్వనున్నారు. ఈ వేడుకకు సినీ, రాజకీయ రంగాల నుంచి పలువురు ప్రముఖులు

..మిగతా 2లో

# కర్నూలు శివారులో.. ఘోర ప్రమాదం

మొదటి పేజీ తరువాయి...

3.30 ప్రాంతంలో చిన్నటేకూరు సమీపంలో బైక్ ఢీకొట్టింది. బైక్ పూర్తిగా బస్సు కిందకు వెళ్లిపోయిందని కర్నూలు కలెక్టర్ సిరి తెలిపారు. ఢీకొట్టిన వెంటనే మంటలు చెలరేగి క్రమంగా బస్సు మొత్తానికి వ్యాపించాయి. డీజిల్? ట్యాంక్ దెబ్బతినకపోయినా, ముందు భాగంలో మంటలు తీవ్రంగా చెలరేగినట్లు డీఐజీ తెలిపారు. బస్సును ఢీకొన్న పల్సర్ బైక్ కర్నూలు ప్రజానగర్‌కు చెందిన శంకర్‌ది అని, ఆయన అక్కడికక్కడే మృతిచెందినట్లు వెల్లడించారు. బైక్ ఢీకొట్టిన తర్వాత బస్సు దాదాపు 300 మీటర్లు లాక్కెళ్లినట్లు తెలిపారు. 12 మంది బయటపడ్డారు: ప్రమాద సమయంలో అత్యవసర ద్వారం పగలగొట్టి 12 మంది బయటపడగలిగారు. వీరిని సమీపంలోని కర్నూలు ఆస్పత్రికి తరలించారు. గాయపడిన వారిలో సత్యనారాయణ, శ్రీలక్ష్మి, నవీన్‌కుమార్, అఖిల్, హారిక, జష్మిత, అకీర, రమేష్, జయసూర్య, సుబ్రహ్మణ్యం, రామిరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి ఉన్నారు. ప్రమాదానికి గురైన బస్సులో ప్రధాన డ్రైవర్ కనిపించడం లేదని డీఐజీ కోయ ప్రవీణ్ తెలిపారు. మరో



డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బస్సు డ్రైవర్లు శివనారాయణ, లక్ష్మయ్యలుగా గుర్తించారు. ఘటనపై పూర్తి దర్యాప్తు కొనసాగుతోంది. బస్సులో ఉన్నవారిలో అశ్విన్‌రెడ్డి (36), జి.ధాత్రి (27), కీర్తి (30), పంకజ్ (28), యువన్ శంకర్‌రాజు (22), తరుణ్ (27), ఆకాశ్ (31), గిరిరావు (48), బున సాయి (33), గణేశ్ (30), జయంత్ పుష్వాహా (27), పిల్వామిన్ బేబి (64), కిశోర్ కుమార్ (41), రమేష్, అనూష, మహ్మద్ ఖైజర్, దీపక్ కుమార్, నవీన్‌కుమార్, ప్రశాంత్, సత్యనారాయణ, మేఘనాథ్, వేణు గుండ, చరిత్, చందన మంగ, సంధ్యారాణి మంగ, గ్లోరియా ఎల్లెస శ్యామ్, సూర్య, హారిక, శ్రీహర్ష, శివ, శ్రీనివాసరెడ్డి, సుబ్రహ్మణ్యం, అశోక్, రామారెడ్డి, ఉమాపతి, అమృత్ కుమార్, వేణుగోపాల్‌రెడ్డి ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. నెల్లూరు జిల్లా వింజమూరు మండలం గొల్లవారిపల్లికి చెందిన గొల్ల రమేష్ (35), ఆయన భార్య అనూష (30), పిల్లలు మన్విత (10), మనీష్ (12) మృతిచెందినట్లు వారి బంధువులు తెలిపారు. ప్రమాదం నుంచి బయటపడ్డ ప్రయాణికుడు ఆకాష్ మాట్లాడుతూ, "ఒక్కసారిగా పెద్ద శబ్దం వినిపించింది. హఠాత్తుగా లేచి చూడగా బస్సు ముందుభాగంలో పెద్దఎత్తున మంటలు చెలరేగాయి. వెంటనే అద్దం పగలగొట్టి బయటకు దూకాను. నాతో పాటు మరో ఇద్దరు బయటపడ్డారు" అని వివరించారు. ఆయన పెయింట్ కంపెనీలో సేల్స్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేస్తున్నట్లు తెలిపారు.

**చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి**

ఈ ఘోర ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దుబాయ్ పర్యటనలో ఉన్న సీఎంకు అధికారులు వివరాలు అందజేశారు. వెంటనే సీఎస్, ఉన్నతాధికారులతో మాట్లాడి పరిస్థితులను సమీక్షించారు. క్షతగాత్రులకు తక్షణ వైద్య సహాయం అందించాలని, మృతుల కుటుంబాలకు తగిన ఆర్థిక సాయం అందించాలంటూ ఆదేశాలు జారీ చేశారు. ఘటనాస్థలికి ఉన్నతాధికారులను పంపించాలని కూడా ఆదేశించారు. ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాన్ని నిర్ధారించేందుకు పోలీసులు, రవాణాశాఖ సంయుక్తంగా దర్యాప్తు చేస్తున్నారు. కర్నూలు జిల్లాలో జరిగిన ఈ ఘోర బస్సు ప్రమాదం రాష్ట్రాన్ని దిగ్భ్రాంతికి గురి చేసింది. సజీవదహనమయిన ప్రయాణికుల మరణం అందరినీ కలచివేస్తోంది.



# తరుముకొస్తున్న తుఫాను

## బంగాళాఖాతంలో అల్పపీడనం
## సోమవారం నాటికి తుపానుగా మారే ఛాన్స్
## నేటి నుంచి సోమవారం వరకు అతి భారీ వర్షాలు
## వాతావరణ శాఖ హెచ్చరిక

హైదరాబాద్, అక్టోబర్ 24 (నమస్తే ఉదయం)

ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడినట్లు అమరావతి వాతావరణ శాఖ ప్రకటించింది. ఇది క్రమంగా బలపడి ఆదివారం సాయంత్రానికి వాయుగుండంగాను సోమవారం నాటికి తుపానుగా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ సంచాలకులు స్టెల్లా తెలిపారు. దీని ప్రభావంతో 4 రోజుల పాటు రాష్ట్రంలోని తిరుపతి, నెల్లూరు, ప్రకాశం, బాపట్ల గుంటూరు, కృష్ణా జిల్లాలలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల వారిని సురక్షితంగా తరలించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. అల్పపీడనం తుపానుగా బలపడతుండటంతో అధికారులతో హోంమంత్రి అనిత సమీక్ష నిర్వహించారు. ఈ అల్పపీడనం సోమవారం నాటికి తుపానుగా బలపడుతుందని, రేపు భారీ వర్షాలు, ఎల్లుండి అతిభారీ వర్షాలు ఉంటాయని అధికారులు తెలిపారు. సోమ, మంగళవారాల్లో అత్యంత భారీ వర్ష సూచన ఉంటుందని మంత్రికి వివరించారు. అయితే తుపాను తీవ్రతను అంచనా వేసి ప్రభావిత జిల్లాలను అలెర్ట్ చేయాలని మంత్రి అనిత అధికారులకు సూచించారు. అలానే ముందస్తు జాగ్రత్త చర్యలు పటిష్ఠంగా అమలు చేయాలని ఆదేశించారు. ఇంకా ప్రాణనష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని, తుపాను సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయాలని మంత్రి అనిత చెప్పారు. క్షేత్రస్థాయిలో యంత్రాంగం మరింత అలెర్ట్‌గా ఉండాలని అధికారులకు మంత్రి సూచించారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో ఉండే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అలానే పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి ఆహారం అందించాలని ఆదేశించారు. భారీవర్షాల దృష్ట్యా వీలైనంత వరకు ప్రజలు ఇంట్లోనే ఉండాలని మంత్రి చెప్పారు. ఏదైనా ఆపద వస్తే విపత్తుల నిర్వహణ సంస్థ కంట్రోల్ రూమ్ నంబర్లు 112, 1070, 18004250101 ఇచ్చారు.

# నేడు మైలార్దేవ్‌పల్లి, శివరాంపల్లి, కిస్మత్పూర్‌లలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

రాజేంద్రనగర్/బండ్లగూడ, అక్టోబర్ 24(నమస్తే ఉదయం) శివరాంపల్లి, మైలార్ దేవుపల్లి, కిస్మత్పూర్ సెక్షన్లలో వివిధ మరమత్రా నిమిత్తం శనివారం విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని ఆయా సెక్షన్ల అసిస్టెంట్ ఇంజనీర్లు తెలిపారు. కిస్మత్పూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో రాక్ చర్చ్ విద్యుత్ ఫీడర్ పరిధిలో



మధ్యాహ్నం మూడున్నర నుండి సాయంత్రం ఐదున్నర వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ మల్లేష్ రాజ్ తెలిపారు. సెక్షన్ పరిధిలో శ్రీ సాయి కాలనీ, ప్రభుత్వ పాఠశాల, రాఘవేంద్ర కాలనీ, ఫైన్ ఏ ఆర్ ఎస్ కాలనీ, ఎన్నారై టౌన్షిప్, రాధ రియాలిటీ వివేకానంద కాలనీ, యాదాద్రి కాలనీ, ఓం నగర్ కాలనీ, ఎస్ ఎం ఎంక్లేవ్ 1,2, సిఎల్ విల్లాస్, పూజా విల్లాస్, రాక్ చర్చ్, కృతి విల్లాస్, మధ్యాహ్నం 11:30 నుండి 12 గంటల వరకు విద్యాపీఠం ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన సరస్వతీ విద్యాపీఠం, భవానీ కాలనీ, సిరి ఎంక్లేవ్, శ్రీనివాసన్ ఎంక్లేవ్, ధాత్రి లేఅవుట్, ఆనంద నగర్, కృష్ణానగర్, శివాజీ యూత్ బిల్డింగ్, బండ్లగూడ జాగిర్, పోచమ్మ టెంపుల్, వికాస్ నగర్ ప్రాంతాలలో ట్రీ కటింగ్, నిర్వాణ నిమిత్తం విద్యుత్ సరఫరా నిపు వేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

**శివరాంపల్లి లో...**

శివరాంపల్లి విద్యుత్ సెక్షన్ పరిధిలోని సులేమాన్ నగర్, భవాని కాలనీ విద్యుత్ ఫీడర్ల పరిధిలో శనివారం ఉదయం 11:30 నుండి మధ్యాహ్నం 2:30 వరకు భవాని కాలనీ, ప్రేమావతి పేట, రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు సులేమాన్ నగర్ విద్యుత్తు ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన డైమండ్ సిటీ సులేమాన్ బాబా దర్గా మహమూద్ బాబా దర్గా ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు అసిస్టెంట్ ఇంజనీర్ నవీన్ తెలిపారు.

**మైలార్దేవ్ పల్లిలో...**

మైలార్ దేవుపల్లి విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరల నిమిత్తం అబ్దుల్లా కాలనీ ఫీడర్ పరిధిలో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు మొగల్ కాలేజ్, అబ్దుల్లా కాలనీ, రెహమత్ కాలనీ, పటేల్ నగర్, హరిజన్ బస్తి మొగల్ కాలనీ ప్రగతి కాలనీ భవాని కాలనీ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా వేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ నవీన్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయనకు కోరారు.

# లోతుగా విచారణ

మొదటి పేజీ తరువాయి...

అలానే ప్రమాద ఘటనపై ఉన్నతస్థాయి కమిటీ వేస్తామని తెలిపారు. ఉన్నతస్థాయి కమిటీలో పోలీసు, రవాణా, రెవెన్యూశాఖ అధికారులు ఉంటారని వివరించారు. రాత్రి ప్రయాణించే ప్రైవేట్ బస్సుల్లో మంటలు అంటుకునే పదార్థాలు ఎక్కువ ఉంటాయని వెల్లడించారు. ప్రమాదం జరిగిన వెంటనే కూటమి ప్రభుత్వం స్పందించిందని ఇంకా సీఎం, డీజీపీ, ఉన్నతాధికారులంతా వెంటనే వివరాలు ఆరా తీశారని మంత్రి అన్నారు. "39 మంది పెద్దవాళ్లు, నలుగురు చిన్నవాళ్లు, ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు ఉన్నారు. 23 మంది పెద్దవాళ్లు, ఇద్దరు పిల్లలు, ఇద్దరు డ్రైవర్లు మొత్తం 27 మంది ఈ ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. వారిలో 9 మందికి ప్రస్తుతం వైద్యం జరుగుతోంది. పెద్దవాళ్లు, పిల్లలతో కలిపి మొత్తం 19 మంది మృతి చెందారు. ఇందులో ఆరుగురు ఏపీకి చెందినవారు ఉండగా, తెలంగాణ నుంచి ఆరుగురు, ఒడిశా నుంచి ఒకరు, బిహార్ నుంచి ఒకరు, తమిళనాడు నుంచి ఇద్దరు, మరో ఇద్దరు కర్ణాటక నుంచి ఉన్నారు. వీరు కాక ఒక గుర్తుతెలియని మృతదేహం ఉంది." అని హెూమ్ మంత్రి అనిత వెల్లడించారు. రాత్రి సమయంలో ప్రమాదం జరగడంతో ఎక్కువ ప్రాణ నష్టం జరిగిందని, ఇకపై ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో జరగకుండా చర్యలు తీసుకుంటామని మంత్రి అనిత తెలిపారు. మృతి చెందిన వారిలో ఏపీకి చెందిన మృతులకు 5 లక్షల రూపాయలు, క్షతగాత్రులకు 2 లక్షల రూపాయలు నష్టపరిహారం ప్రకటించారు. ఈ ప్రమాదంపై 16 బృందాలతో అన్ని కోణాల్లో పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్నామని మంత్రి అనిత తెలిపారు. ఈ సమావేశంలో డిజీపీ హరీష్ గుప్తా పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డిని తన పెళ్లికి ఆహ్వానించిన నారా రోహిత్

మొదటి పేజీ తరువాయి...

హాజరుకానున్నట్లు సమాచారం. 'ప్రతినిధి-2' సినిమా షూటింగ్ సమయంలో రోహిత్, శిరీష మధ్య ఏర్పడిన స్నేహం ప్రేమగా మారింది. ఇరు కుటుంబాల అంగీకారంతో గత ఏడాది అక్టోబర్ 13న హైదరాబాద్‌లోని నోవాటెల్ హెూటల్‌లో వీరి నిశ్చితార్థం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, భువనేశ్వరి దంపతులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అయితే, ఆ తర్వాత కొద్ది కాలానికే రోహిత్ తండ్రి రామ్మూర్తి నాయుడు కన్నుమూయడంతో పెళ్లి వాయిదా పడింది. దాదాపు ఏడాది తర్వాత ఇప్పుడు పెళ్లి తేదీ ఖరారు కావడంతో నారా కుటుంబంలో పండుగ వాతావరణం నెలకొంది. రోహిత్ స్వయంగా రాజకీయ, సినీ ప్రముఖులను కలిసి శుభలేఖలు అందిస్తూ పెళ్లికి ఆహ్వానిస్తున్నారు.

# తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం.. జాయింట్ కలెక్టర్ పోస్టు రద్దు

మొదటి పేజీ తరువాయి...

సరిహద్దులను గుర్తించడం వంటి కీలక విధులు నిర్వర్తిస్తారు. భూ సర్వే, హక్కుల నిర్ధారణ, సెటిల్‌మెంట్ ప్రక్రియలను పూర్తి చేయడం వీరి బాధ్యత.ఈ కొత్త అధికారాల కింద, అటవీ భూములకు సంబంధించిన రికార్డులను సమగ్రంగా పరిశీలించడం, అవకతవకలపై విచారణ జరపడం, చట్టపరమైన ప్రకటనలు జారీ చేయడం వంటివి చేస్తారు. విధి నిర్వహణలో భాగంగా అటవీ ప్రాంతంలోకి ప్రవేశించే అధికారం కూడా వీరికి ఉంటుంది. ఈ మొత్తం ప్రక్రియను ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ పర్యవేక్షిస్తారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని అన్ని జిల్లాల కలెక్టర్లు, రెవెన్యూ అధికారులకు సూచనలు అందాయి. అయితే, ఈ కొత్త అటవీ బాధ్యతలతో పాటు అదనపు కలెక్టర్లు తమ సాధారణ పరిపాలనా విధులను కూడా యధావిధిగా కొనసాగించాల్సి ఉంటుంది. జిల్లా కలెక్టర్‌కు సహాయకులుగా రెవెన్యూ, భూ కేటాయింపులు, పౌర సరఫరాలు, భూభారతి వంటి అంశాలను పర్యవేక్షించడంతో పాటు స్థానిక సంస్థలైన గ్రామ పంచాయతీలు, పురపాలక సంఘాల అభివృద్ధి ప్రణాళికలను కూడా వీరే చూస్తారు. పచ్చదనం, పరిశుభ్రత వంటి ప్రత్యేక కార్యక్రమాల అమలు, ప్రభుత్వ పథకాల పర్యవేక్షణ వీరి విధుల్లో భాగంగా ఉంటాయి.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గట్టిగా బుద్ధి చెప్పాలి

## సెక్యూరిటీ లేకుండా చిక్కడపల్లికి రాగలవా
## నిరుద్యోగుల ప్రశ్నలకు సమాధానం చెప్పగలవా
## బాకీ కార్డు విడుదల సందర్భంగా హరీష్ విమర్శలు

హైదరాబాద్, అక్టోబర్ 24 (నమస్తే ఉదయం)

సీఎం రేవంత్ రెడ్డికి దమ్ముంటే పోలీసులు లేకుండా ఒక్కసారి అశోక్‌నగర్, చిక్కడపల్లి లైబ్రరీకి రావాలని సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు సవాల్ విసిరారు. బట్టలూడదీసి ఉడగొడుతారని అంటే ఘాటుగా హరీశ్‌రావు హెచ్చరించారు. కాంగ్రెస్ నిరుద్యోగ బాకీ కార్డు ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడారు. ఇచ్చిన మాట నిలుపుకో అని బాకీ కార్డులు రేవంత్ రెడ్డిని ప్రశ్నిస్తున్నాయి. ఎన్నికల ముందు వేడుకున్నడు, వాడుకున్నడు. అధికారంలోకి వచ్చాక వదిలేసారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలతో అశోక్ నగర్, సరూర్ నగర్ స్టేడియంలో మీటింగులు పెట్టించారు. ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి అని మాయ మాటలు చెప్పారు. మోసం చేసారు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వడం లేదు గానీ, రెండు నెలల ముందే మద్యం నోటిఫికేషన్లు ఇచ్చిండు. జాబ్ క్యాలెండర్ అని జాబ్ లెస్ క్యాలెండర్ విడుదల చేసారు. జాబ్ క్యాలెండర్‌లో చెప్పినట్లు ఒక్క నోటిఫికేషన్ అయినా ఇచ్చారా రేవంత్ రెడ్డి. 2 లక్షల ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ బోగస్. రాజీవ్ యువ వికాసం వికసించకముందే వాడిపోయింది. జూన్ 2 నాడు 5 లక్షల మంది నిరుద్యోగులకు యువ వికాసం కింద సాయం చేస్తం



అన్నడు. మాటలు బోగస్ హామీలు బోగస్ అయ్యాయని హరీశ్‌రావు మండిపడ్డారు. రేవంత్ రెడ్డి కళ్లు తెరిపించేందుకు మీ చేతిలో అవకాశం ఉంది. కొంతమంది నిరుద్యోగులు కూడా నామినేషన్లు వేసారు. కాంగ్రెస్ పార్టీని చిత్తుగా జూబ్లిహిల్స్‌లో ఓడించాలె. ఆనాడు కాంగ్రెస్‌ను గెలిపించేందుకు బస్సు యాత్ర చేసారు. కాంగ్రెస్‌కు సురుకు పుట్టాలంటే జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీని ఓడించేందుకు నిరుద్యోగులు దండు కట్టాలె. నిరుద్యోగ యువకులే కాంగ్రెస్‌ను ఓడించారనే

విషయం రాహుల్ గాంధీకి అర్థం కావాలె. తనతప్పు తాను తెలుసుకునేందుకు మనం కాంగ్రెస్‌ను ఓడించాలె అని హరీశ్‌రావు పిలుపునిచ్చారు. విద్యా శాఖ మంత్రిగా, మున్సిపల్ మంత్రిగా, హోం మంత్రిగా, ముఖ్యమంత్రిగా సీఎం రేవంత్ రెడ్డి ఫెయిల్ అయ్యాడని హరీశ్‌రావు తీవ్రంగా విమర్శించారు. కలెక్షన్ల మంత్రిగా, వసూళ్ల మంత్రిగా మాత్రం పాస్ అయిపోయిండు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.జీవో 29, జీవో 55పై నేను ఆనాడు అసెంబ్లీలో గట్టిగా మాట్లాడాను. భట్టి గారు దళిత మంత్రిగా ఉన్నారు మీరైనా పట్టించుకోండి అంటే పట్టించుకోలేదు. జాబులు నింపండి అంటే జేబులు నింపుకుంటున్నరు. గల్లా పెట్టెలు నింపుకుంటున్నరు. విద్య రాని వ్యక్తి విద్య శాఖ మంత్రి. అతి ఎక్కువ క్రిమినల్ కేసులు ఉన్న వ్యక్తి హోం మంత్రిగా ఉన్నారని హరీశ్‌రావు విమర్శించారు. మా ప్రభుత్వం టీఎస్ ఐపాస్ ద్వారా పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షించింది. నేడు ఈ ప్రభుత్వం మంత్రులు, ముఖ్యమంత్రి గన్నులు పెట్టి బెదిరిస్తున్నరు. రేవంత్ రెడ్డి గన్ ఇచ్చి పంపించాడు అని మంత్రి కుమార్తె చెప్పింది. ఐఏఎస్ ఆఫీసర్ వీఆర్ఎస్‌తో మధ్యలోనే వెళ్లిపోతున్నడు. లక్షా 64వేల ప్రభుత్వ ఉద్యోగాలను బిఆర్ఎస్ ఇచ్చింది. గ్రూప్ 1, గ్రూప్ 2 ఆలస్యం అయ్యింది. 5 శాతం లోకల్ రిజర్వేషన్ సాధించాం. నోటిఫికేషన్లు ఇచ్చింది బిఆర్ఎస్, పరీక్ష పెట్టింది బిఆర్ఎస్, ఫిజికల్ టెస్టు పెట్టింది బిఆర్ఎస్, ఎంపిక చేసింది బిఆర్ఎస్. నియామకపత్రాలు ఇచ్చింది రేవంత్. దీంతో 60వేల ఉద్యోగాలు ఇచ్చినా అని ప్రచారం చేసుకుంటున్నడు రేవంత్ రెడ్డి అని హరీశ్‌రావు మండిపడ్డారు. అందులో 15400 ఎస్సై కానిస్టేబుల్ నోటిఫికేషన్ ఇచ్చింది బిఆర్ఎస్. 9 వేల గురుకులాల ఉద్యోగాల నోటిఫికేషన్ ఇచ్చింది బిఆర్ఎస్. 8 వేల గ్రూప్ 4 నోటిఫికేషన్ ఇచ్చింది బిఆర్ఎస్. హెల్త్ డిపార్టుమెంట్‌లో 7 వేల ఉద్యోగాలు ఇచ్చింది బిఆర్ఎస్. జేఎల్ 1300, ఆరు వేల టీచర్ల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చింది బిఆర్ఎస్. అచ్చంగా కాంగ్రెస్ నోటిఫికేషన్ ఇచ్చి భర్తీ చేసింది కేవలం 10 వేల ఉద్యోగాలు మాత్రమే అని హరీశ్‌రావు పేర్కొన్నారు.వెంటనే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్ చేస్తున్నాం. మేం హామి ఇస్తున్నాం. అసెంబ్లీ వేదికగా మీకోసం పోరాటం చేస్తం. మొన్న అడిగితే ఒక్కటే నాడు అసెంబ్లీ పెట్టి పారిపోయిండు. అసెంబ్లీ పెట్టడానికి కూడా భయమే. జెన్కో, జీపీవో, పోలీసు, డిప్యూటీ సర్వేయర్, ఇతర గ్రూప్స్ నోటిఫికేషన్ల కోసం బిఆర్ఎస్ పోరాటం చేస్తుంది. అన్ని జిల్లా కేంద్రంలో బాకీ కార్డులు పెట్టి యువతను ఏకం చేస్తం. ప్రత్యక్ష పోరాటం బిఆర్ఎస్ చేస్తుంది. మీకు అండగా ఉంటది అని హరీశ్‌రావు స్పష్టం చేశారు.



వ్యవసాయ మార్కెట్లో దీపావళి లక్ష్మీ పూజలు చేస్తున్న చైర్మన్, వ్యాపారస్తులు

# వ్యవసాయ మార్కెట్‌లో ఘనంగా దీపావళి లక్ష్మీ పూజలు

జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 24(నమస్తే ఉదయం):జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో దీపావళి ముహూర్తం లో భాగంగా వేద పండితులచే లక్ష్మి పూజలు శుక్రవారం నిర్వహించారు.దీపావళి సందర్భంగా అనవాయితీ లో భాగంగా దీపావళి లక్ష్మీ పూజలు ఘనంగా నిర్వహించి ధాన్యం కొనుగోలు ప్రారంబించారు.ఈ కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ ఏఎంసీ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి జీవన్ కుమార్, ఏఎంసి వైస్ చైర్మన్ కొల్లూరి నరసింహులు (శివ), ఏఎంసి డైరెక్టర్లు బానోతు బన్సి నాయక్ , నామాల శ్రీనివాస్, నాగబండి రవీందర్, తోటకూరి రమేష్ యాదవ్, ఎండీ భాష్మియా, బంధ కుమార్, పర్ష సిద్దేశ్, వ్యాపారులు పజ్జూరి జయహరి, కనుగంటి ముత్తయ్య, మాశెట్టి వెంకన్న, మాశెట్టి అశోక్, బచ్చు రమేష్, గాదె శ్రీనివాస్, యంసని శ్రీనివాస్, ద్వారక బజాజ్, జనగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, నాయకులు కరుణాకర్ రెడ్డి, రైతు సంఘం నాయకులు చందు నాయక్, బిర్రయ్య, దాడువాయి మధు, హమాలీ సంఘం నాయకులు రాజు, వీరస్వామి, సిద్దయ్య, రైతులు ,ప్రజలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను అన్ని విధాల ఆదుకుంటాం: మంత్రి జూపల్లి కృష్ణారావు





గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 24(నమస్తే ఉదయం) కర్నూలు జిల్లాలో జరిగిన ప్రైవేట్ ట్రావెల్ బస్సు ప్రమాదంలో మృతి చెందిన, గాయపడ్డ తెలంగాణ ప్రాంతానికి చెందిన బాధిత కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. శుక్రవారం ప్రమాద ఘటనా స్థలాన్ని జోగులాంబ గద్వాల జిల్లా అధికారులతో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బస్సు ప్రమాద ఘటనలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఆరుగురు మృతి చెందారని, పదిమంది గాయాలతో బయటపడ్డారన్నారు. మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నామన్నారు. మృతి చెందిన తెలంగాణ రాష్ట్రానికి చెందిన వారికి సీఎం రేవంత్ రెడ్డి రూ.5 లక్షలు, గాయపడ్డ వారికి రూ.2 లక్షల చొప్పున ఎక్స్గ్రేషియా ప్రకటించారన్నారు. ఈ ప్రమాదం బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంతో జరిగిందని, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మహబూబ్ నగర్ జిల్లాలోనూ 2013లో పాలెం వద్ద జరిగిన ఘటనలో 48 మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. ప్రైవేట్ బస్సుల యాజమాన్యాలు సుశిక్షకులైన డ్రైవర్లను నియమించుకునేలా, రవాణా శాఖ నియమ, నిబంధనలను కచ్చితంగా పాటించేలా ఆదేశాలు జారీ చేస్తామన్నారు. మంత్రితోపాటు తెలంగాణ జెన్కో సిఎండి హరీష్, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్, ఎస్పీ శ్రీనివాసరావు, డీఎస్పీ మొగిలయ్య. ఆర్డీవో అలివేలు, ఉండవెల్లి ఎమ్మార్వో ప్రభాకర్, తదితరులున్నారు.

## బస్సు ప్రమాద స్థలాన్ని పరిశీలించి బాధితులను పరామర్శించిన జోగులాంబ గద్వాల్ కలెక్టర్, ఎస్పీ

గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 24(నమస్తే ఉదయం)కర్నూలు జిల్లా కల్లూరు మండలం చిన్నటేకూరు వద్ద శుక్రవారం చోటుచేసుకున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాద ఘటన స్థలాన్ని జోగులాంబ గద్వాల్ జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్, మరియు జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు స్వయంగా సంఘటన స్థలాన్ని పరిశీలించారు.ప్రమాదంపై సంబంధిత అధికారులతో చర్చించి, సహాయక చర్యలను వేగవంతం చేయుటకు అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. బాధిత కుటుంబాలకు అవసరమైన అన్ని సహాయాలు అందించేందుకు కర్నూలు జిల్లా యంత్రాంగం తో కలిసి జోగులాంబ గద్వాల జిల్లా యంత్రాంగం కూడా కృషి చేస్తోందన్నారు.బస్సు ప్రమాదంలో చిక్కుకున్న ప్రయాణికుల కుటుంబ సభ్యులకు అవసరమైన సాయం అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం క్రింది అధికారులతో హెల్ప్‌లైన్ (సహాయ కేంద్రం) ఏర్పాటు చేసింది.

శ్రీ రామచంద్ర, అసిస్టెంట్ సెక్రటరీ: 9912919545

చిట్టిబాబు సెక్షన్ ఆఫీసర్:9440854433

ఈ నేపథ్యంలో జోగులాంబ గద్వాల్ జిల్లా పోలీసు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడమైనది. సమాచార కోసం బాధిత కుటుంబాలు క్రింది నంబర్‌కు సంప్రదించవచ్చు.

గద్వాల్ పోలీస్ ఆఫీసు కంట్రోల్ రూమ్ నం. 8712661828

గద్వాల్ కలెక్టరేట్ లోని కంట్రోల్ నం 9502271122

కలెక్టరేట్ లోని హెల్ప్ డెస్క్ నం. 9100901599, 9100901598

కర్నూల్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి కంట్రోల్ రూమ్ నం.9100901604





ఎల్ఓసి మంజూరి పత్రాన్ని అందజేస్తున్న నాగపురి కిరణ్ కుమార్ గౌడ్

## బనుక బాలరాజుకు 3 లక్షల సిఎంఆర్ఎఫ్ (ఎల్ఓసి)

### అందజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్

జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 24(నమస్తే ఉదయం): జిల్లాలోని జనగామ మండలం శామీర్ పేట గ్రామ యాదవ సామాజిక వర్గ కుటుంబానికి చెందిన బనుక బాలరాజు తండ్రి రామస్వామికి ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతుండగా, స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ వెంటనే బీసీ సంక్షేమ, రవాణ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి మూడు లక్షల రూపాయల (3,0,0000) ఎల్ఓసి మంజూరు చేయించారు. ఎల్ఓసి మంజూరు పత్రాన్ని బాధిత కుటుంబానికి నాగపురి కిరణ్ కుమార్ శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబసభ్యులు మాట్లాడుతూ సిఎంఆర్ఎఫ్ (ఎల్ఓసి )ని మంజూరు చేయించిన మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు అలాగే నాగపురి కిరణ్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు గణిపాక మహేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు సర్వల నర్సింగరావు, పాక్స్ డైరెక్టర్ రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్, ఏఎంసి చైర్మన్


## సీసీఐ కేంద్రాల్లోనే పత్తిని అమ్మండి

### ప్రభుత్వ కనీస మద్దతు ధర 8110 పొందండి

### కపాస్ కిసాన్ యాప్‌లో స్లాట్ బుకింగ్ తప్పనిసరి .. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 24 (నమస్తే ఉదయం): జిల్లా లోని పత్తి రైతులు, తాము పండించిన పత్తిని సిసిఐ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు.జనగామ మండలం లోని, ఓబుల కేశవపూర్ గ్రామంలో గల శ్రీ వేంకటేశ్వర కాటన్ ఇండస్ట్రీస్ లో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 2025-26 సంవత్సరానికి గాను కేంద్ర ప్రభుత్వం పత్తి పంటకు కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ. 8,110 గా నిర్ణయించిందన్నారు. 8 నుండి 12% వరకు తేమ శాతం ఒక్కో శాతం పెరిగిన మేరకు, ధర కూడా ఒక శాతం తగ్గుతుందన్నారు.12% కంటే ఎక్కువ తేమ శాతం ఉన్న పత్తిని సిసిఐ వారు కొనుగోలు చేయరని... రైతులందరు ఈ విషయాన్ని దృష్టి లో ఉంచుకొని, ఇంటి దగ్గరే పత్తిని ఆరబెట్టుకొని సరైన తేమ శాతం తీసుకొచ్చి మద్దతు ధర పొందగలన్నారు.ఈ సారి రైతుల సౌకర్యార్థం, పత్తి కొనుగోళ్లలో స్లాట్ బుకింగ్ విధానం ఉందని, పత్తి రైతులందరూ ఖచ్చితంగా, ముందస్తుగా కపాస్ కిసాన్ యాప్ ద్వారా, జిన్నింగ్ మిల్లు ఎంపిక చేసుకొని, స్లాట్ బుక్ చేసుకొని, ఆ బుకింగ్ చేసుకున్న తేదీ ప్రకారం, సరైన తేమ శాతం తో తీసుకువచ్చి, తమ పత్తి ని అమ్ముకొని, కనీస మద్దతు ధర రూ. 8,110/- క్వింటాల్ కి పొందాలన్నారు.స్లాట్ బుక్ చేసుకునే విధానం వల్ల రైతులు జిన్నింగ్ మిల్లుల వద్ద రోజుల తరబడి వెయిట్ చూసే అవసరం ఉండదన్నారు.స్లాట్ అందుబాటులో ఉన్నది చూసుకొని దాని ప్రకారం సరిగ్గా తేమ ఉంచుకొని, జిన్నింగ్ మిల్లుకు తీసుకువచ్చి ఎటువంటి ఇబ్బంది లేకుండా అమ్ముకోవాల్సిందిగా సూచించారు.కపాస్ కిసాన్ యాప్ లో స్లాట్ బుకింగ్ నందు ఏమైనా సందేహాలున్నచో, మీ సమీప వ్యవసాయ మార్కెట్ కమిటీ నందు గానీ లేదా వ్యవసాయ విస్తరణ అధికారిని గాని సంప్రదించాలన్నారు.పత్తి కొనుగోలు కేంద్రాల్లో అన్ని జాగ్రత్త చర్యలు తప్పకుండ తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమం లో మార్కెటింగ్ అధికారి నరేందర్, జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ శివరాజ్ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్స్, సీసీఐ అధికారులు నర్సి రెడ్డి, జీన్నింగ్ మిల్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## శబరికి కాలినడకన బయలుదేరిన ఉప్పరపల్లికి చెందిన స్వాములు



రాజేంద్రనగర్, 24(నమస్తే ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఉప్పర్ పల్లి కి చెందిన అయ్యప్ప మాల ధరించిన స్వాములు కాలినడకన చివరికి బయలుదేరి వెళ్లారు. శనివారం ఉప్పరపల్లి శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం కృష్ణ గౌడ్ మామ గురుస్వామి ఆధ్వర్యంలో ఉప్పరపల్లి నుండి శబరిమలై అయ్యప్ప సన్నిధానం వరకు మొట్టమొదటిసారిగా 35 మంది స్వాములతో పాదయాత్ర వెళ్తున్నాం అని తెలిపారు ఫిబ్రవరి లో అయ్యప్ప స్వామి విగ్రహం ప్రతిష్టాపన చేసిన తర్వాత పాదయాత్రగా వస్తామని మొక్కిన మొక్కును తీర్చుకోవడానికి వెళ్తున్నామని తెలిపారు అయ్యప్ప స్వామి విగ్రహం ఐదు ఫీట్లు పంచలోహాలతో ప్రపంచంలోనే అతి పెద్ద విగ్రహము అని కిట్టు గురుస్వామి తెలిపారు ఈ అయ్యప్ప దేవాలయం గిన్నిస్ బుక్ లో ఎక్కవలెను అని తెలిపారు..



అల్వాల్ లో సమావేశం లో మాట్లాడుతున్న ప్రొఫెసర్ కిషన్ రావు

## సీనియర్ సిటిజన్లు ఆడుతూ పాడుతూ ఆరోగ్యంగా ఉండాలి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి (అల్వాల్ సర్కిల్) అక్టోబర్ 24 (నమస్తే ఉదయం): శుక్రవారం అల్వాల్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ 15వ సర్వసభ్య సమావేశం మంజీరా నగర్ కాలనీలో నీ పార్కులో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ కిషన్ రావు మాజీ వైస్ ఛాన్సలర్ తెలుగు విశ్వవిద్యాలయం, కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్, రాజేశ్వరరావు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సౌందర్యేషన్ జనరల్ సెక్రెటరీ సుదర్శన్ రావులు పాల్గొని సమావేశాన్ని జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంవత్సరములో ఎంతోమంది ప్రజలకు, సీనియర్ సిటిజనులకు ఉపయోగపడే బ్లడ్ డొనేషన్ క్యాంపులు, నేషనల్ ఫెస్టివల్స్ పంద్రాగస్టు, రిపబ్లిక్ డే వంటి కార్యక్రమాలు, నవకల కేంద్రంలో టేక్ కేర్ సెంటర్, లైబ్రరీ సమకూర్చడం జరిగిందని తెలియజేశారు. సమావేశంలో ప్రొఫెసర్ కిషన్ రావు మాట్లాడుతూ అందరు కలిసి, ఆడుతు పాడుతు ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని అసోసియేషన్ అభివృద్ధికి పాటుపడాలని సభ్యులను కోరారు. తదనంతరం అత్యంత సీనియర్ సిటిజన్ లను సన్మానించుకున్నారు. ఆటల పోటీల లో పాల్గొన్న వారికి బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం అల్వాల్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా సౌందర్య షన్, ప్రధాన కార్యదర్శి సుదర్శన్ రావు, ఉపాధ్యక్షులు పెద్ది రమేష్, కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, ప్రకాష్, పద్మ, చారి, బాబురావు ఎన్నికైనట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ గురునాధరావు , సూర్య ప్రకాష్, శ్రీనివాస్ రెడ్డి, రాజేంద్రప్రసాద్, ఇంద్రారెడ్డి, రామచంద్రయ్య, సుదర్శన్ రెడ్డి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిన తోటకూర వజ్రేష్ యాదవ్.

## ప్రజా ప్రభుత్వంలో ప్రజలంతా సుఖంగా ఉండాలి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( ఘట్కేసర్ మున్సిపల్ ) అక్టోబర్ 24 ( నమస్తే ఉదయం ) ఘట్కేసర్ శుక్రవారం మేడ్చల్ నియోజకవర్గంలోని ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఘనపురం గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ పూజా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ తోటకూర వజ్రేష్ యాదవ్, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి తో పాటు స్థానిక మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి లబ్ధిదారుల ఇందిరమ్మ ఇళ్లను పూజా చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వజ్రేష్ యాదవ్ గారు,"కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పేద కుటుంబాలకు స్వంత గృహ సాకారం చేస్తూ ఇందిరమ్మ ఇళ్లు అందజేసిందన్నారు. ఈ పథకం ద్వారా లక్షలాది కుటుంబాలకు లబ్ధి చేకూరిందని అని చెప్పారు. లబ్ధిదారులు మాట్లాడుతూ 5 లక్షల రూపాయల ఆర్థిక సాయంతో తమకు సొంత ఇల్లు కలగజేసినందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జీ వజ్రేష్ యాదవ్ లకు జీవితాంతం రుణపడి ఉంటామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మల్లిపెద్ది శరత్ చంద్రా రెడ్డి మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాకు అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, ఘట్కేసర్ మున్సిపల్ మాజీ చైర్మన్ పావని జంగయ్య యాదవ్, ఘట్కేసర్ పోచారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యాలు యాదవ్, సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సగ్గు అనిత, సామల, అమర్ , మచ్చేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్, రూప్ సింగ్ నాయక్, వెంకటేష్ ముదిరాజ్, ఎస్టీ సెల్ నాయకులు నానావత్ సురేష్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## కర్నూలులో ట్రావెల్స్ బస్సు ప్రమాద ఘటన బాధకారం

### కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహదేవుని శ్రీనివాస్



జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 24(నమస్తే ఉదయం): హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుకు జరిగిన ఘోర అగ్ని ప్రమాదం పట్ల కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహదేవుని శ్రీనివాస్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కర్నూలులో ట్రావెల్స్ బస్సు ప్రమాద ఘటన బాధకారమన్నారు. బస్సులో ప్రయాణిస్తున్న వారిలో ఇరవై మంది సజీవ దహనమై ప్రాణాలు కోల్పోవడం పట్ల తీవ్ర సంతాపాన్ని ప్రకటించారు. మరణించిన వారి కుటుంబాలకు రూ.5 లక్షలు, క్షతగాత్రులకు రూ.2 లక్షలు ఎక్స్‌గ్రేషియా తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిందని, ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్య చికిత్స అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.కర్నూలులో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాదంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని మహదేవుని శ్రీనివాస్ డిమాండ్ చేశారు.



ఎంజెపి గురుకుల (బాలురు) పాఠశాల లో విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్

## ఎం జె పి గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

### పరీక్షలపై ప్రత్యేక ఫోకస్ పెట్టాలి .. టైం కి తినాలి.. టైం కి చదవాలి

### సమయాన్ని వృధా చేసుకోవద్దు .. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 24(నమస్తే ఉదయం): జిల్లా లోని జనగామ మండలం పెంబర్తి గ్రామంలోని మహాత్మా జ్యోతిరావు పూలే బిసి బాలుర గురుకుల పాఠశాల ను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు.ముందుగా స్టాఫ్ రూమ్ కి వెళ్లి టీచర్ల అటెండెన్స్ రిజిస్టర్ ను పరిశీలించారు.పాఠశాల పరిసరాలను చూసి, ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు.అనంతరం టెన్త్ క్లాస్ తరగతి లోకి వెళ్లి విద్యార్థులతో పలు అంశాలపై మాట్లాడారు.సిలబస్ ఎంతవరకు అయింది, ఎలా ప్రిపేర్ అవుతున్నారు, రోజుకి ఎన్ని గంటలు కష్టపడుతున్నారు, స్టడీ అవర్ లో ఏం చదువుతున్నారు, మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా తదితర వివరాలను ప్రిన్సిపాల్ చంద్రమోహన్ ని అడిగి తెలుసుకున్నారు.పదవ తరగతి పరీక్షలకు ప్రత్యేక కార్యాచరణ పెట్టుకొని, ఇప్పటి నుండే ప్రిపేర్ అవ్వాలని, ఏ ఒక్క రోజు సమయం వృధా చేయకూడదన్నారు.ఏ టైంలో చేసేది అదే టైంలో చేయాలని, టైం కి తిని, తొందరగా పడుకొని, పొద్దున్నే లేవాలన్నారు.హార్డుగా ఉన్న సబ్జెక్టులను ఒకటికి రెండు సార్లు రివిజన్ చేసుకొని, స్టడీ హావర్ టైంలో వీక్ ఉన్న సబ్జెక్టు పైన ప్రత్యేకంగా దృష్టి పెట్టాలన్నారు.ఎస్ఏ 1 పరీక్షల్లో ఏ విద్యార్థికి..ఏ ఏ సబ్జెక్ట్ లో ఎన్ని మార్కులు వచ్చాయని, రిపోర్టును పరిశీలించారు.ఇక్కడ స్కూల్ లో విద్య బాగుందని, వేరే ప్రాంతం నుంచి వచ్చి మీ తల్లిదండ్రులు ఈ స్కూల్లో జాయిన్ చేపించారన్నారు.వారి నమ్మకాన్ని నిలబెట్టే విధంగా మంచిగా కష్టపడి పదవ తరగతి పరీక్షల్లో బాగా మార్కులు వచ్చేలా విద్యార్థులు కష్టపడాలన్నారు.ఉపాధ్యాయులు కుడా పదవ తరగతి విద్యార్థుల మీద ప్రత్యేక ద్రుష్టి పెట్టాలని, ఏ సబ్జెక్ట్ లో, ఏ విద్యార్థి వీక్ గా ఉన్నారో ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలన్నారు.అవసరం ఉన్న విద్యార్థులకు పలు మార్లు రివిజన్ చేస్తూ వారు ఆయా సబ్జెక్ట్ ల్లో రాణించేలా చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



యూనియన్ బ్యాంకును ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్

## యూనియన్ బ్యాంకు సేవలు ప్రజలందరికి అందుబాటులో ఉండాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

### ఐడిఓసి కలెక్టర్ భవనం పక్కన యూనియన్ బ్యాంకు శాఖ సేవలు ప్రారంభం

జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 24(నమస్తే ఉదయం): జనగామ కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ చేతుల మీదుగా శుక్రవారంయూనియన్ బ్యాంకు అఫ్ ఇండియా శాఖ సేవలు ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ బ్యాంకు సేవలను కలెక్టరేట్ దగ్గరగా ప్రారంభించినందుకు బ్యాంకు వారిని అభినందించారు.ఈ బ్యాంకు సేవలు ప్రజలకు అందరికీ అందుబాటులో ఉంటాయని అన్నారు. యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో బిజినెస్ కరస్పాండెంట్ ద్వారా అన్ని గ్రామాలలో మారుమూల ప్రజలకు బ్యాంకు సేవలను అందించాలన్నారు. బ్యాంక్ అంటే..ఒక నమ్మకం గా లోన్ లను బ్యాంకు సేవలను అందిస్తున్నారన్నారు. జనగామ జిల్లా అభివృద్ధిలో భాగంగా బ్యాంకులు యాక్టివ్గా పాల్గొనాలని అన్నారు. అనంతరం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ జనరల్ మేనేజర్ భాస్కర్ రావు మాట్లాడుతూ, బ్యాంకు సేవలను మరింతగా జనగామ ప్రజలకి అందిస్తామని తెలిపారు. ఖాతాదారులందరు కూడా బ్యాంకు సేవలను విధిగా వినియోగించుకోవాలని కోరారు. రీజినల్ మేనేజర్ కమలాకర్ మాట్లాడుతూ, బ్యాంక్ ఖాతాదారులకు మరిన్ని సేవలను అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం శ్రీరామ్, బ్యాంకు మేనేజర్, సిబ్బంది ఖాతాదారులు పాల్గొన్నారు.

## కురుమూర్తి రాయనికి స్వయంగా పట్టు వస్త్రాన్ని నేసిన మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సాక బాలనారాయణ



కొత్తకోట,అక్టోబర్ 24 (నమస్తే ఉదయం )తెలంగాణ రాష్ట్రంలోనే అత్యంత ప్రజాదరణ కలిగినటువంటి బ్రహ్మోత్సవాలలో ముఖ్యమైనటువంటిది కురుమూర్తి జాతర. ఉమ్మడి పాలమూరు జిల్లాలో పేదల తిరుపతిగా పేరుగాంచిన కురుమూర్తి జాతర ఉత్సవాలు బుధవారం రోజు ప్రారంభమయ్యాయి ఈ జాతరలో ఉద్దాల ఉత్సవం చాలా గొప్పగా ఆర్భాటంగా నిర్వహిస్తారు. బ్రహ్మోత్సవాలలో తొలి ఘట్టం స్వామివారి ఆభరణాలు , పట్టు వస్త్రాలు అలంకరణ . అందులో భాగంగా స్వామివారికి అమరచింత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం పట్టు వస్త్రాలు నేసి స్వామివారికి ఊరేగింపుగా తీసుకువెళ్లి అలంకరించడం ఆనవాయితీగా వస్తుంది అందులో భాగంగా స్వామివారికి అలంకరించే శేష వస్త్రాన్ని అమరచింత పద్మశాలీ సంఘం సభ్యులతో కలిసి పద్మశాలి ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు సాక బాలనారాయణ స్వయంగా మగ్గంపై కూర్చుని నేశారు. ఇట్టి వస్త్రాలను స్వామివారి ఆభరణాలతో పాటుగా ఈ ఆదివారం స్వామివారికి అలంకరిస్తారని తెలిపారు.

# పుస్తకాలు జ్ఞానాన్ని పెంపొందిస్తాయి


పుస్తక ప్రదర్శన ను ప్రారంభిస్తున్న వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ జీ ఈ సీ హెచ్ విద్యాసాగర్


పుస్తక ప్రదర్శన ను తిలకించడానికి క్యూ కట్టిన విద్యార్థులు


రిజిస్ట్రేషన్ చేసుకుంటున్న విద్యార్థులు

## వ్యవసాయ వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ జీఈసీహెచ్ విద్యాసాగర్

బుద్వేల్, అక్టోబరు 24 (నమస్తే ఉదయం): పుస్తకాలు జ్ఞానాన్ని పెంచుతాయని, ప్రతి విద్యార్థి మంచి పుస్తకాలను ఎంచుకుని తమ జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాయలం రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఈ సీహెచ్ విద్యాసాగర్ అన్నారు. ఇంటర్నేషనల్ ఓపెన్ యాక్సెస్ వీక్ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నాలెడ్జ్ మేనేజ్మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శనను ఏర్పాటు చేశారు. సెంట్రల్ లైబ్రేరి ప్రాంగణంలో రెండు రోజుల పాటు నిర్వహించే ఈ పుస్తక ప్రదర్శనను విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ జీఈసీహెచ్ విద్యాసాగర్ ప్రారంభించారు. ఢిల్లీ, హైదరాబాద్ లకు చెందిన 8 పబ్లికేషన్స్ ఇక్కడ స్టాల్ లు ఏర్పాటు చేశారు. పుస్తక ప్రదర్శనను రిజిస్ట్రార్ డాక్టర్ జీఈసీహెచ్ విద్యాసాగర్ తో పాటు విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులు పరిశీలించి యూనివర్శిటీ లైబ్రేరిలో కొనుగోలు కోసం ప్రతిపాదించారు.

### వ్యవసాయ రంగానికి చెందిన అనేక పుస్తకాలు ప్రదర్శనలో ఉంచారు: విద్యార్థులు

వర్శిటీ సెంట్రల్ లైబ్రేరీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల విద్యార్థులు తిలకించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పుస్తక ప్రదర్శనలో వ్యవసాయ అనుబంధ రంగాలకు చెందిన వివిధ పుస్తకాలు పూర్తి సమాచారంతో ఉ



అధ్యాపకులు

ండటం సంతోషంగా ఉందన్నారు. మొక్కల ఆరోగ్యం, వరి పండించడంలో తీసుకోవల్సిన జాగ్రత బిలు, పురుగులు వాటి వల్ల కలిగే లాభ నష్టాలు, వివిధ రకాల కలప, ఆర్గానిక్ ఫార్మింగ్ తో పాటు పోటీ పరీక్షలకు సంబందించి వివిధ రకాల పుస్తకాలు ప్రదర్శనలో ఉన్నాయని, అవి ఎంతో జ్ఞానాన్ని ఇచ్చేవిగా కనిపించాయని తెలిపారు. మంచి మంచి పుస్తకాలను ఎంపిక చేసి వాటిని వ్యవసాయ విశ్వవిద్యాలయం సెంట్రల్ లైబ్రేరీ లో విద్యార్థుల కోసం కొనుగోలు చేయాలని సూచనలు చేశారు. తమకు నచ్చిన పుస్తకాలను ఆయా విభాగాల నిపునులైన



పుస్తక ప్రదర్శన ను తిలకిస్తున్న విద్యార్థులు

అధ్యాపకులకుచూపించి ఈ ప్రతిపాధనలు చేశారు. లైబ్రెరియన్ డాక్టర్ వివేక్ వర్ధన్, అసిస్టెంట్ ప్రొఫెసర్ లైబ్రేరీ సైన్స్ డాక్టర్ ఎన్ పి రవి కుమార్ పర్యవేక్షణలో పుస్తక ప్రదర్శన జరిగింది. కార్యక్రమంలో వర్శిటీ ఉన్నతాధికారులు డాక్టర్ కె బి ఈశ్వరీ, డాక్టర్ ఎం యాకాద్రి, డాక్టర్ రమణారావు, డి.శివాజీ, డాక్టర్ ఎం.గోవర్ధన్, డాక్టర్ వి.సుధాకర్ లు పాల్గొన్నారు.




## ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో మరో 150 బీఎస్సీ అగ్రికల్చర్ సీట్లు

### కొత్తగా ఏర్పాటు కానున్న మూడు కళాశాలలో 90 సీట్లు
### బీసీ సంక్షేమ గురుకుల సోసైటీ సహకారంతో 60సీట్లు
### ఉప కులపతి ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య వెల్లడి



బుద్వేల్, అక్టోబరు 24 (నమస్తే ఉదయం) : ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలో ఈ ఏడాది నుంచి బీఎస్సీ (హానర్స్) అగ్రికల్చర్ కోర్సులో మరో 150 సీట్లు అందుబాటులోకి రానున్నాయని వర్శిటీ ఉప కులపతి ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య ప్రకటించారు. ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ విశ్వవిద్యాలయానికి మూడు నూతన వ్యవసాయ కళాశాలలను మంజూరు చేసిందన్నారు. హుజూర్ నగర్ లో ఏర్పాటు కానున్న కళాశాలలో 30సీట్లు, కొడంగల్ లో రానున్న కళాశాలలో 30 సీట్లు, నిజామాబాద్ లో ఏర్పాటు కానున్న కళాశాలలో 30 సీట్లు అందుబాటులోకి రానున్నాయని ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య తెలిపారు. ఇదివరకే ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈ సీట్ల భర్తీకి త్వరలో ప్రత్యేకంగా కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. మరో వైపు మహాత్మా జ్యోతిరావు పూలే తెలంగాణ వెనుకబడిన సంక్షేమ గురుకుల విద్యాసంస్థల సొసైటీ ఆర్థిక సహకారంతో తెలంగాణ ఎపిసెట్ - 2025 లో అర్హత సాదించిన వెనుకబడిన తరగతుల విద్యార్థులకు బీఎస్సీ అగ్రికల్చర్ లో మరో 60 సీట్లను ఈ విద్యా సంవత్సరం నుంచి అందుబాటులోకి తీసుకురానున్నట్లు జానయ్య తెలిపారు. ఈ సీట్లను రాజేంద్రనగర్, వరంగల్, జగిత్యాల, పాలెం, సిరిసిల్ల, అశ్వారావుపేట్ కళాశాలలో ఒక్కో కళాశాలలో 10 సీట్ల చొప్పున భర్తీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సీట్లలో ప్రవేశాల కోసం ug.mjptbcwreis.net, pjtau.edu.in వెబ్ సైట్ లలో మరలా ఈ నెల 29వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవల్సిందిగా ప్రొఫెసర్ జానయ్య తెలిపారు.



ఆరాంఘర్ చౌరస్తాలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభించిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్

## ఆరాంఘర్, కాటేదాన్ ప్రాంతాలలో ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్ల ప్రారంభం

బుద్వేల్, అక్టోబరు 24 (నమస్తే ఉదయం) : రాజేంద్రనగర్ సర్కిల్ ఆరాంఘర్ గ్రామీణ బస్ స్టాప్, కాటేదాన్ సిటిజన్ కాంట వద్ద శుక్రవారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ తెలం గాణ ఇంధిరా మహిళా శక్తి క్యాంటీన్లను ప్రారంభించారు. హరే రామ హరే క్రిష్ణ ట్రస్టు సహకారంతో ఏర్పాటు చేసిన ఈ క్యాంటీన్లలో ప్రతి రోజు ఉదయం 7 నుంచి 9 గంటల వరకు అల్పాహారం, మధ్యాహ్నం 12 గంటల నుంచి 2 గంటల వరకు భోజనం అందించబడుతుం దన్నారు. రూ.5రూపాయలకే ఈ సౌకర్యం అందుబాటులో ఉ ంటుందన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు ఉపాది అవకాశాలు కల్పించడంతో పాటు ప్రజలకు తక్కువ ధరకే అహారాన్ని అందించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో గుడి మల్కాపూర్ పూల మార్కెట్ డైరెక్టర్ బండారి శంకర్, రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ ప్రాజెక్టు ఆఫీసర్ డాక్టర్ స్వాతి, కమ్యూనిటీ ఆర్గనైజర్ విజయేందర్, లక్ష్మన్, విజయ్, రేణుక, ఉపేందర్, కాంగ్రెస్ పార్టీ మైలార్దేవుపల్లి డివిజన్ అధ్యక్షుడు నత్తి ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.


చింతకుంట పార్కును పరిశీలిస్తున్న హైడ్రా అధికారులు

## చింతకుంటను బతుకమ్మకుంటగా అభివృద్ధి చేయాలి

బుద్వేల్, అక్టోబరు 24 (నమస్తే ఉదయం): అత్తాపూర్ డివిజన్ కాంతారెడ్డినగర్ ను అనుకుని ఉన్న చింతకుంట పార్కును శుక్రవారం హైడ్రా, జీహెచ్ఎంసీ అధికారులు స్థానికులతో కలసి పరిశీలించారు. చింతకుంట ను బతుకమ్మ కుంట గా అభివృద్ధి చేయాలని స్థానికుల విజ్ఞప్తి మేరకు హైడ్రా ఇన్స్ పెక్టర్ మల్లేశ్, డీఆర్ఎఫ్ ఇంచార్జి జమీల్ లు చింతకుంట పార్కును పరిశీలిం చారు. రాజేంద్రనగర్ సర్కిల్ లోని బ్రముకుదౌల, అంబర్ పేట్ లోని బతుకమ్మ కుంటను అభివృద్ధి చేసిన మాదిరిగా చింతకుంట ను అభివృద్ధి చేయాలని స్థానిక వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, సామాజిక కార్యకర్త మ్యాడం మధుసూదన్ లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా హైడ్రా అధికారులు కమిషనర్ ఏవీ రంగనాథ్ దృష్టికి చింతకుంట పార్కు గురిం చి తీసుకువెళ్లి అభివృద్ధి చేయడానికి ప్రయత్నిస్తామన్నారు. ప్రజలు ముందుకు వచ్చి చింతకుంట ను బతుకమ్మ కుంటగా అభివృద్ధి చేసుకోవడానికి ముందుకు రావాలన్నారు.



## ఉద్యానరంగంలో నూతన ఆవిష్కరణలపై దృష్టి

### ఉద్యాన వర్సిటీ వైస్ ఛాన్సర్ డాక్టర్ దండ రాజిరెడ్డి

రాజేంద్రనగర్, అక్టోబర్ 24(నమస్తే ఉదయం) ఉద్యాన పంటలు, ఉత్పత్తులు రాష్ట్రంలోని ప్రతి ఇంటికి అందేలా "ఇంటింటికి ఉద్యానం" అనే కార్యక్రమాన్ని త్వరలోనే చేపట్టనున్నట్లు శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విద్యాలయం వైస్ ఛాన్సర్ డాక్టర్ దండ రాజిరెడ్డి అన్నారు. సంవత్సర పరిపాలన కాలం సందర్భంగా విశ్వవిద్యాలయం ప్రధాన కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సర్ మాట్లాడుతూ ఉద్యాన రంగంలో మేలైన అభివృద్ధికి కృత్రిమ మేధను అన్వయించేందుకు కావలసిన ప్రత్యేక కార్యకరణ రూపొందిస్తున్నామని పేర్కొన్నారు. ఆధునిక హంగులతో పరిశోధన ఇంకుబేషన్ కేంద్రాలు, విద్యార్థుల కోసం అంకుర పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు పోటీ పరీక్షలలో నైపుణ్యం పెంచేందుకు "జే ఆర్ ఎఫ్ కం కాంపిటీటివ్ సెల్" ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. అనేక లాభాలు ఉన్న 'జీనోమ్ ఎడిటింగ్, టిష్యూ కల్చర్ పై పరిశోధనలకు ప్రత్యేకంగా సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్సు కేంద్రాన్ని త్వరలోనే ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. "విద్యార్థులు పరిశోధనలో ఆవిష్కరణలకు ఆసక్తి చూపాలి. ఫలితాలు ఎప్పటికప్పుడు రైతులకు అందేలా పేరెన్నిక కలిగిన జనరల్లలో పరిశోధన పత్రాలు ప్రచురించాలి. అలాగే విద్యార్థులే వర్సిటీ భవిష్యత్తుకు మూల స్తంభాలుగా ఎదగాలని" వైస్ ఛాన్సర్ పిలుపునిచ్చారు. విద్యార్థి స్థాయిలోనే మరింత లోతైన పరిశోధనలు చేపట్టేందుకు గాను దేశంలో పేరుపొందిన పరిశోధక సంస్థలతో కలిసి పనిచేసేందుకు విద్యార్థులకు అవకాశాలు కల్పిస్తున్నట్లు డాక్టర్ రాజిరెడ్డి తెలిపారు. గత సంవత్సరంలో వైస్ ఛాన్సర్ నేతృత్వంలో జరిగిన పరిశోధన, బోధన, విస్తరణ రంగంలో సాధించిన విజయాలను వర్సిటీ డీన్ డాక్టర్ జె. చీనా నివేదించారు. ఈ సందర్భంగా సంవత్సరంలో వర్సిటీ సాధించిన విజయాలపై రూపొందించిన "క్రానికల్ ఆఫ్ ప్రోగ్రెస్", ఆల్బమ్ లను వైస్ ఛాన్సర్ విడుదల చేశారు. కార్యక్రమంలో వర్సిటీ డీన్ డాక్టర్ జె. చీనా, రిజిస్టర్ డాక్టర్ ఏ. భగవాన్, డాక్టర్ ఎం రాజశేఖర్, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ ఎన్. శ్రీనివాసన్, కన్సల్టెంట్ డాక్టర్ కే. వీరాంజనేయులు, డాక్టర్ వినోదిని, అసోసియేట్ డీన్లు డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ సైదయ్య, డాక్టర్ అనిత కుమారి, పోతురాజు యాదయ్య, చెంచు రామయ్య, వీరన్న, ప్రొఫెసర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజకీయలలో ఉన్నంత కాలం బీఆర్ఎస్‌లోనే

### వద్దుఅనుకంటే విశ్రాంతి తీసుకుంటాను... పార్టీ మారే ప్రసక్తి లేదు...

### గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ సాయిబాబా

శేరిలింగంపల్లి అక్టోబర్ 23, (నమస్తే ఉదయం) నాయకులు గోడదూకి వేరే పార్టీలోకి జంప్ చేస్తుంటే ఉన్న చోటా మోటా కార్యకర్తలు ఈ గట్టునుండాలా ఆ గట్టుకు వెళ్లాలా చూస్తున్నారు. పార్టీ కేడర్ ని ఒక తాటిపై నడిపించి పార్టీ బలోపేతానికి కృషి చేసిన నాయకులు అందుకని గుణంగా అడుగులు వేయకపోవడంతో సగటు కార్యకర్త ఆందోళన వ్యక్తం చేస్తున్నాడు. రెండు రోజుల క్రితం హరీష్ రావు శేరిలింగంపల్లి సందర్శన సమయంలో నాయకుల మద్య ఉన్న విబేధాలు మారోసారి బయటపడ్డాయి. మాజీ కార్పొరేటర్ సాయిబాబాను హరీష్ రావుని కలవకుండా పక్క నియోజకవర్గం నాయకుడు అడ్డు తగలడంతో అలిగి వెళ్లిపోయారు. అప్పటినుండి సాయిబాబా పార్టీ మారతారని ఊహాగానాలు ఊపందుకున్నాయి. సాయిబాబాను ప్రశ్నించగా రాజకీయాలలో ఉన్నంత వరకు బీఆర్ఎస్ పార్టీ లోనే ఉంటాను. రాజకీయాలు వద్దనుకుంటే విశ్రాంతి తీసుకుంటానని గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ సాయి బాబా తెలిపారు. మాజీ ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు శేరిలింగంపల్లి బస్తీ దవాఖాన సందర్శించిన సందర్భంగా సాయిబాబాపై పక్క నియోజకవర్గం వర్గానికి చెందిన ఓ నాయకుడు దురుసుగా ప్రవర్తించడం మాజీ మంత్రి దగ్గర వెళ్ళానియక పోవడంతో అలిగి వెళ్లి పోయిన విషయం విధితమే. కార్యక్రమం అనంతరం హరీష్ రావు సాయిబాబాకు ఫోన్ చేసిన స్పందించక పోళడంతో పార్టీ మారతున్నట్లుం పుకార్లు వినిపించాయి. కొంత సమయం తరువాత మరోకసారి హరీష్ రావు ఫోన్ చేసి సాయిబాబాను సముదాయించినట్లు తెలిసింది. శేరిలింగంపల్లి సందర్శన సమయంలో జరిగిన వివాదం తరువాత సాయి బాబా పార్టీ మారతడని పుకార్లు సికార్లు చేశాయి. ఈ విషయంపై నమస్తే ఉదయం సాయిబాబాను పలకరించింది. తను రాజకీయలలో ఉన్నంత కాలం బీఆర్ఎస్ లోనే ఉంటానని వద్దనుకుంటే విశ్రాంతి తీసుకుంటానని చెప్పారు. తమది రాజకీయ కుటుంబ కాదని టిఆర్ఎస్ బీసి సెల్ రాష్ట్ర అధ్యక్షుడు స్వర్గీయ కొండకల్ శంకర్ గౌడ్ ప్రోత్సాహంతో 2011 పార్టీలో రావడం జరిగిందని చెప్పారు. తన మొదటి అడుగు బీఆర్ఎస్ పార్టీతోనే ప్రారంభమైయింది తనకు గుర్తింపు తెచ్చింది ఆదే పార్టీ అన్నారు. ఉన్నని రోజులు ఇక్కడే ఉంటాను కావాలని ఎవరైన ఇబందులు సృష్టిస్తే బరించినంత కాలం బరిస్తాను. కాదనుకుంటే విశ్రాంతి తీసుకొని వ్యాపారం చేసుకుంటానని చెప్పారు. పార్టీలో చేరిన తరువాత గచ్చిబౌలి కార్పొరేటర్ టికెట్ తీసుకొని ఎన్నికలలో గెలిచి ఐదేళ్లు ప్రజలకు సేవ చేసే అవకాశం పార్టీ కల్పిందని తెలిపారు. గత జీహెచ్ఎంసీ ఎన్నికలలో స్వల్ప ఓట్లతో ఓడిపోయినప్పటికీ తాను ప్రజలకు సేవ చేయడంలో వెనకడుగు




వేయలేదని నిత్యం ప్రజలు కార్యకర్తలకు అందుబాటులో ఉంటున్నట్లు తెలిపారు. ప్రస్తుత శాసనసభ్యుడు పార్టీ మారినప్పటి నుండి అధిష్టానం ఏ కార్యక్రమానికి పిలుపునిచ్చిన తాను ముందుండి విజయవంత చేసేందుకు తన వంతు కృషి చేస్తున్నానన్నారు. గత ఏడాదిన్నరగా కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పార్టీ ఎక్కడ బలహీనపడకుండా తనవంతుడు కృషి చేసినట్లు సాయి బాబా వివరించారు. రాజకీయాల్లో తనకు గుర్తింపు వచ్చింది బీఆర్ఎస్ ద్వారనేనని తల్లిలాంటి పార్టీని ఎప్పటికి వదలన్నారు. రాజకీలలోకి వచ్చినప్పటి నుండి సాయి బాబా ప్రతేక గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం శంకర్ గౌడ్ తోకలసి ముందుండి నడిచినట్లు తెలిపారు. కార్యకర్తలకు ఎదైన ఇబ్బంది ఉంటే స్పందించి సహయం చేయడం వారి బాగోగులు చూడవల్సిన బాద్యత తమపై ఉందన్నారు. గతంలో కార్పొరేటర్ల గాపని చేస్తున్న సమయంలో కూడా ఎలాంటి ఆరోపణలు విమర్శలకు తావివ్వకుండా ప్రజలతో నడిచాడు సాయిబాబా. పదవులలో కోసం పార్టీ మారుతున్న ప్రస్తుత తరుణంలో పార్టీ ఓటమి చెందిన నిరాశ చేందకుండా రేపటి విజయం కోసం ఎదురు చూస్తు సాగుతున్న నాయకులం అన్నారు. బలమైన క్యాడర్ ఉన్న బీఆర్ఎస్ పార్టీకి ప్రజాదరణ ఉన్న నాయకుడిని నియోజకవర్గం ఇంచార్జ్ నియమిస్తే బాగుంటుందని కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు.



## గగన్ పహాడ్‌లో అభివృద్ధి పనులు ప్రారంభం

రాజేంద్రనగర్, అక్టోబర్ 24(నమస్తే ఉదయం) మైలార్ దేవుపల్లి డివిజన్ పరిధిలోని గగన్ పహాడ్ బస్తీలో సిసి రోడ్ల పనులు శుక్రవారం ప్రారంభమయ్యాయి. స్థానిక ప్రజలు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లడంతో నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభించడం జరిగిందని డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎన్ ధనుంజయ్ తెలిపారు. అభివృద్ధి కోసం అహర్నిశలు ప్రజల కోసం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భారత్ యూత్ క్లబ్ నాయకులు బి లక్ష్మణ్ ఈ యాదయ్య ఎల్లయ్య జోగి శేఖర్ రత్నం జై శివ జె శ్రీనివాస్ ఆనంద్ చిన్న వినయ్ నరేందర్ దయానంద్ అజయ్ చింటూ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733